క్లుప్తంగా

ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 137 మంది దంపతులు పాల్గొని హోమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి సమర్పించారు. లోక కల్యాణార్థం దేవస్థానంలో హోమం నిర్వహించినట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రుద్రపాక సొసైటీ చైర్మన్‌గా పిన్నమనేని

నందివాడ: మండలంలోని తొమ్మిది సొసైటీలకు ప్రభుత్వం త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రుద్రపాకకు మాజీ మంత్రి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, చినలింగాలకు కొలకలేటి భవానీప్రసాద్, ఇలపర్రుకు సుంకర శ్రీనివాసరావు, జనార్దనపురానికి కొల్లారెడ్డి శివనారాయణస్వామిరెడ్డి, కుదరవల్లికి అల్లాడ చంద్రమౌళి, పెదవిరివాడకు మావులేటి ముకేష్, పోలుకొండకు పర్వతనేని వెంకటరామప్రసాద్, తమిరిశకు తోట ధర్మారావు, వెన్ననపూడికి సూరపనేని నాగేశ్వరరావును చైర్మన్లుగా నియమించారు.

మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

గుడివాడరూరల్: మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని టూటౌన్ సీఐ కె.హనీష్ అన్నారు. స్థానిక నైజాంపేట ప్రాంతంలోని మహిళలకు మహిళల భద్రత, సాంకేతిక అవగాహన, కుటుంబ సంక్షేమానికి సంబంధించి పలు అంశాలపై మంగళవారం అవగాహన సదస్సును టూటౌన్ పోలీసులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా ఆపద సమయంలో శక్తి యాప్ ఉపయోగించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం ఇవ్వడం తదితర అంశాలను సీఐ వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

డిగ్రీ కాలేజీలో బీఏ పొలిటికల్ సైన్స్ కోర్సు

కైకలూరు: వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2025–26 విద్యా సంవత్సరం నుంచి బీఏ పొలిటికల్ సైన్స్ అనే నూతన కోర్సును ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత మంగళవారం తెలిపారు. ఈ నెల 18 నుంచి కాలేజీలో కోర్సు పొందే విద్యార్థులు సంప్రదించాలని పేర్కొన్నారు. అనంతరం జాతీయ గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్.రంగనాథన్ చిత్రపటం వద్ద ఘనంగా నివాళుల ర్పించారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి

గుడ్లవల్లేరు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీన జాతీయ జెండా ప్రతి ఇంటా ఎగరాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరులో మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీని నిర్వహించారు.

ముదినేపల్లి రూరల్: స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని అల్లూరు హైస్కూల్ విద్యార్థులు మంగళవారం తిరంగా యాత్రను నిర్వహించారు. జాతీయ పతాకాలను చేతపట్టుకుని విద్యార్థులు గ్రామంలో యాత్రను జరిపారు. పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ శీలం శ్యామల పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా ప్రజల మధ్య ఐకమత్యాన్ని ప్రోత్సహించవచ్చని ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్ఎస్ భాస్కరరావు, అధ్యక్ష ఉపాధ్యక్షులు గంజాల శ్రీనివాసరావు, యర్రంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఐక్య వేదిక మండల కమిటీ సభ్యులు జాతీయ జెండాలను ప్రదర్శించి, ఎగుర వేశారు.

కైకలూరులో..

కైకలూరు: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎంపీపీ అడవి కృష్ణ పిలుపునిచ్చారు. కైకలూరు ట్రావెలర్స్ బంగ్లాలో జెండాల ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు బి. జగదీష్, నాయకులు వెంకటరామప్రసాద్, రాంబాబు పాల్గొన్నారు.

వైస్ ఎంపీడీఓగా లక్ష్మీనారాయణ

మండవల్లి: వైస్ ఎంపీడీఓగా బి.లక్ష్మీనారాయణ మంగళవారం విధులు చేపట్టారు. ఈ మేరకు ఎంపీడీఓ కే రామలింగేశ్వరరావుకు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. ఆయన ఇరగవరం మండలం రేలంగి పంచాయతీ నుంచి ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఇక్కడ వైస్ ఎంపీడీఓగా జాయిన్ అయ్యారు.

జూదరుల అరెస్ట్

కైకలూరు: పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని కైకలూరు మండలం, వింజరం లాకుల శివారు సాలిపేటలో అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ పి.కృష్ణ, ఎస్ఐ ఆర్.శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. నిందితుల నుంచి రూ.10,300ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.



ముదినేపల్లి-గుడ్లవల్లేరు రోడ్డు దుస్థితి



గుంతలమయంగా మారిన పెంజెండ్ర-గుడ్లవల్లేరు రోడ్డు

అడుగు పడదు.. కాలు కదలదు!

గుడ్లవల్లేరు మండలంలో రోడ్ల అభివృద్ధి జరిగేనా?

గుడ్లవల్లేరు: మండలంలోని పలు రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కౌతవరం నుంచి డోకిపర్రు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. అలాగే గుడ్లవల్లేరు–ముదినేపల్లి రోడ్డు, పెంజెండ్ర- గుడ్లవల్లేరు ప్రధాన రహదారుల్లో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. వాహన చోదకులకు తమ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే రోడ్లపై గుంతల్లో వర్షం నీరు చేరి ఎంత లోతు ఉందో తెలియక వాహన చోదకులు ప్ర మాదాలకు గుర్పై గాయాల పాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఈ రోడ్ల నిర్మా ణం చేస్తున్న ప్రభుత్వ తీరు అగమ్యగోచరంగా ఉందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.



డోకిపర్రు రోడ్డుపై ఉన్న గుంతల్లో చేరిన వర్షం నీరు

దిక్కు తోచని స్థితిలో రోడ్ల పనులు

గుడ్లవల్లేరు నుంచి పెంజెండ్ర రోడ్డుకు మరమ్మతులను నిర్వహించేందుకు రూ.50 లక్షలను ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ పనులు నిర్వహించాల్సిన కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోయారు. అలాగే గుడ్లవల్లేరు నుంచి డోకిపర్రు రోడ్డు నిర్మాణం పరిస్థితి కూడా అగమ్యగోచరంగానే మారింది. ఆ రోడ్డును కాంట్రాక్టర్‌కు బిల్లులు రావడం లేదని వదిలేసి కనబడకుండా పోయారు. గుడ్లవల్లేరు నుంచి ముదినేపల్లి రోడ్డు పనులకు ప్రభుత్వం రూ2.50 కోట్లను కేటాయించింది. ఆ రోడ్డు పనులను ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంతవరకు ఆ పనుల నిర్వహణ జాడే లేకుండా పోయింది.

పట్టించుకోవడం లేదు



మా ముదినేపల్లి నుంచి గుడ్లవల్లేరు ప్రధాన రోడ్డులో అడుగు వేయాలంటే ముందుకు సాగటం లేదు. అన్నీ మోకాలు లోతు గుంతలే. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేదు. ఇప్పటికైనా మా రోడ్డుకు పనులు నిర్వహించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

– ఇంటూరి దావీదు, జేమ్స్‌పేట, గుడ్లవల్లేరు మండలం

మాటలే.. చేతలేవీ?



మా పెంజెండ్ర నుంచి గుడ్లవల్లేరు ప్రధాన రహదారే కాకుండా మండలంలోని ప్రధాన రోడ్ల పనుల విషయంలో హామీలు అయితే ప్రభుత్వం ఇస్తోంది. ఆ హామీలను అమలు చేయకుండా ఆదమరుస్తోంది. కూటమి ప్రభుత్వం వస్తే.. రోడ్లన్నీ బాగు చేస్తామంటే ఇదేనా?

– బలుసు జితేంద్ర, వైఎస్సార్ సీపీ గుడ్లవల్లేరు మండల పోలింగ్ స్టేషన్ల కన్వీనర్

రైతులను కన్నీరు పెట్టించడం మంచిది కాదు

మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పామర్రు(మొవ్వ): రైతులను కన్నీరు పెట్టించడం రాష్ట్రానికి ఏ మాత్రం మంచిది కాదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ అని అబద్ధపు మాటలు చెప్పే కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మానవత్వంతో స్పందించాలన్నారు. అన్నదాతలు సుఖంగా ఉండేందుకు తగిన మొత్తంలో యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అన్ని సొసైటీల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్న ప్రైవేటు డీలర్లు, షాపుల నిర్వాహకుల ఆగడాలను నియంత్రించాలని కోరారు. నేడు రాష్ట్రంలో నడుస్తున్నది మాయ మాటల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియా అందుతుంది అని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, కూటమి నాయకులు సమస్యను బయటికి పొక్కకుండా కప్పి వేశారన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరూ యూరియా కోసం ఒక్కసారిగా రోడ్డెక్కే సరికి ఇరకాటంలో పడ్డారన్నారు. ఎప్పటికప్పుడు సరిపడినంత యూరియా స్థానిక పీఏసీఎస్‌ల్లో అందుబాటులో ఉంచుతున్నామని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో వేకువజామునుంచే రైతులు యూరియా కోసం పీఏసీఎస్‌ల వద్ద బారులు తీరి కనిపిస్తున్నారన్నారు. బహిరంగ మార్కెట్లోని డీలర్లు, ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి రూ.265 యూరియా బస్తాను రూ.420 నుంచి రూ.450 వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. కొందరు యూరియా కావాలంటే వారి వద్ద లభించే గుళికలు, జింక్ లాంటి వాటిని కచ్చితంగా కొనాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అందుబాటులో ఉన్న స్టాక్ కంటే అధిక సంఖ్యలో రైతులు రావడంతో సొసైటీ సిబ్బంది భయపడి పోలీసుల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అన్నదాతకు తప్పని యూరియా కష్టాలు



వానపాముల పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

- పోలీసుల సమక్షంలో యూరియా అందజేత

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల పీఏసీఎస్‌కు మంగళవారం యూరియా రావటంతో రైతులు దాన్ని తీసుకునేందుకు గంటల తరబడి నిలబడి బారులు తీరారు. పీఏసీఎస్‌కు యూరియా వచ్చిందని రైతులకు తెలియటంతో ఒక్కసారిగా అధిక సంఖ్యలో పీఏసీఎస్ వద్దకు తరలి వచ్చారు. వానపాముల, కొర్నిపాడు, రావులపాడు, పాములపాడు, జమిదింటకుర్రు తదితర గ్రామాల నుంచి రైతులు రావటంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో సొసైటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించి పిలిపించారు. పోలీసులు వచ్చి రైతులు లైన్లో నిలబెట్టారు. 17 టన్నుల యూరియా అంటే 300 బస్తాలు మాత్రమే వచ్చిందని, రైతుకు ఒక్క బస్తా చొప్పున మాత్రమే ఇస్తామని పీఏసీఎస్ కార్యదర్శి ఎం.సురేష్ చెప్పారు. రైతులు చేసేదే లేక ఒక్క యూరియా కట్ట కోసం గంటల తరబడి నిలబడి తీసుకున్నారు.

రైతుల అసంతృప్తి

పీఏసీఎస్ ద్వారా ఇచ్చే ఒక్క బస్తా యూరియా సరిపోదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొర్నిపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు ఎం.స్వామి మాట్లాడుతూ తాను 20 ఎకరాలు సాగు చేస్తుంటే ఒక బస్తా యూరియా ఏ మూలకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పంటకు యూరియా తప్పనిసరిగా అవసరం ఉందని రైతులు అందరూ పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ పాలకుల దినోత్సవం

గుడివాడ టౌన్: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని గ్రంథ పాలకుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ పద్మజ, కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, అధ్యాపకులు డీఎస్ ప్రత్యూష, ఎ. షకీల, సీహెచ్ ప్రకాష్ పాల్గొన్నారు.



డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న ఏఎన్నార్ కళాశాల యాజమాన్యం

ఆదిత్య డిగ్రీ కళాశాల్లో..

స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అలియాబేగం, గ్రంథాలయ అధికారి ఎం.శరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు టి. సతీష్‌చంద్ర, జి. జీవన్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి సాయం

ముదినేపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి మేము సైతం టీం సభ్యులు సాయం అందజేశారు. మండలంలోని పెయ్యేరు వైఎస్సార్ కాలనీకి చెందిన రావూరి అమ్మాజీ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతోంది. ఎలాంటి పనులు చేయలేకపోవడంతో పోషణ భారంగా మారింది. విషయం తెలుసుకున్న పెయ్యేరుకు చెందిన మేము సైతం టీం నిర్వాహకుడు మొవ్వ ఫణీంద్ర నెలకు సరిపడా నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సాయన్ని వృద్ధురాలు అమ్మాజీకి మంగళవారం అందజేశారు.దాకరం సర్పంచ్ జాస్తి రాజా, విరావిగుంట మాజీ సర్పంచ్ భూపతి రవీంద్ర, పాస్టర్ ఉచ్చుల విజయ కుమార్ పాల్గొన్నారు.

సుబ్బారాయుడికి అభిషేకాలు

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్‌లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో స్వామికి మంగళవారం విశేష అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ఈఓ గంగాశ్రీదేవి పర్యవేక్షణ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు

వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్



పామర్రు(మొవ్వ): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఎంతలా భ్రష్టు పట్టిస్తున్నారో ఈరోజు పులివెందులలో జరిగిన అప్రజాస్వామిక జెడ్పీటీసీ ఉప ఎన్నికలే నిలువెత్తు నిదర్శనమని పామర్రు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ధ్వజమెత్తారు. కైలే అనిల్‌కుమార్ మంగళవారం పామర్రులో మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల వ్యవస్థను కూటమి ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందన్నారు. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం దుర్వినియోగం చేసి వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ పోలింగ్ ఏజెంట్లపై, సామాన్యులపై అడ్డగోలుగా దాడులు చేస్తూ అక్రమ అరెస్టులతో భయపెడుతోందని చెప్పారు. బూతుల వద్దకు వెళ్లనీయకుండా, ఓటు హక్కు వినియోగించుకోనీయకుండా టీడీపీ నేతలు ఎంత నీచంగా ప్రవర్తించారో అందరూ చూశారన్నారు. ఇంత గందరగోళ పరిస్థితులను టీడీపీ సృష్టించినా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వీటిన్నింటినీ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. రిగ్గింగ్‌కు పాల్పడిన టీడీపీకి పోలీస్ వ్యవస్థ సహకరించడం సిగ్గు చేటన్నారు. వ్యవస్థలు ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోతే ప్రజలే కూటమికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి



గుడివాడలో మాత్రలు వేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు



పమిడిముక్కలలో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీడీఓ



వెలంపేట అంగన్‌వాడీ కేంద్రంలో మాత్ర వేస్తున్న డాక్టర్ అనుపమ



మొవ్వలో మాత్రలు వేస్తున్న హెచ్ఎం

పెదపారుపూడి: నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎంపీడీఓ విమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సం పురస్కరించుని విద్యార్థులకు మంగళవారం డీ వార్మింగ్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసినట్లు పేర్కొన్నారు. ఈఓఆర్డీ వంగా శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూచిపూడి శ్రీసిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో, మొవ్వలోని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కూచిపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఏఎన్ఎం సమిత, సీహెచ్ఓ కే దివ్య, ఆశ వర్కర్ శ్యామల పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగనవాడీ కేంద్రాలు, పాఠశాలల్లో డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. పమిడిముక్కల హైస్కూల్లో విద్యార్థులకు ఎంపీడీఓ రామకృష్ణ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓ శ్రీనివాస్, వైద్యులు సైరా, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో.

గుడ్లవల్లేరు: స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల్లో విద్యార్థులకు పీహెచ్‌సీ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. కార్యక్రమంలో ఆ విద్యా సంస్థ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ, రమాదేవి, కె.జ్యోతి, కె.చందన, వి.విజయలక్ష్మి, టి.సుధారాణి పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు/కలిదిండి: నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కైకలూరు, కలిదిండి మండలాల్లో అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. కైకలూరు మండలంలో శీతనపల్లి, కొల్లేటికోట పీహెచ్‌సీ పరిధిలో 13,911 మంది విద్యార్థులకు మాత్రలు వేసి 97 శాతం లక్ష్యం సాధించారు. కలిదిండి మండలంలో కలిదిండి, మూలలంక, కోరుకొల్లు పీహెచ్‌సీల పరిధిలో మొదటి రోజు 9,809 మందికి మాత్రలు అందించి 94.4 శాతం సాధించారు. వెలంపేట అంగన్‌వాడీ కేంద్రంలో పాల్గొన్న ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ ఎన్.దీప్తి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 311 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,216 మంది చిన్నారులకు అల్బెండజోల్ మందులు అందిస్తున్నామన్నారు. డాక్టర్లు అన్నపూర్ణ, అనుపమ, హేమంత్, జాహ్నవి, జయరాజ్, నజీనా పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక కాకర్ల వీధిలోని గాంధి మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. గుడివాడ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ జాన్ ట్విన్సన్, ఎంఎల్ఓ సీహెచ్ రజిని, రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలి

పమిడిముక్కల: ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఏపీఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం పీహెచ్‌సీలో ఉల్లాస్‌పై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 2,500 మంది వయోజన విద్య నేర్చుకునే వారిని గుర్తించినట్లు తెలిపారు. ప్రతి 10 మందికి ఒక విద్యా వలంటీర్ చొప్పున మండలంలో 250 మందిని నియమించినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ సొసైటీ ఎన్నికలు నిర్వహించండి

గుడివాడ టౌన్: వ్యవసాయ సొసైటీల ఎన్నికలు నిర్వహించకపోవడంతో రైతులు ఇబ్బందుల పడుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయినా ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ విధానాన్ని విమర్శించిన కూటమి ప్రభుత్వం కూడా త్రీమ్యాన్ కమిటీ వేసి చేతులు దులుపుకుంటుందన్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఆర్. కొండ, బి. ప్రసాదు పాల్గొన్నారు.

కుమార్తె అదృశ్యంపై ఫిర్యాదు

ముదినేపల్లి రూరల్: కుమార్తె అదృశ్యంపై తల్లి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. మండలంలోని సింగరాయపాలెంకు చెందిన కొరగుంట పద్మావతి కుమార్తె ఊర్మిళ పదేళ్ల కిందట అదే గ్రామానికి చెందిన కాకర్ల గోపిని ప్రేమ వివాహం చేసుకుంది. ప్రస్తుతం ఊర్మిళ స్థానిక ప్రైవేటు ఫ్యాక్టరీలో కూలి పనులకు వెళ్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఊర్మిళ భర్త గోపి అత్త పద్మావతికి ఫోన్ చేసి భార్య కనిపించడం లేదంటూ తెలియజేశాడు. దీంతో పద్మావతి బంధువుల ఇంటి వద్ద విచారించినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్ఐ వీరభద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సామూహిక కుంకుమార్చన



కైకలూరు: స్థానిక శ్యామలాంబ దేవస్థానంలో మహిళా భక్తులు మంగళవారం సామూహిక కుంకుమార్చన చేశారు. స్థానిక శ్రీమన్నారాయణ గోష్టి అధ్యక్షురాలు చిట్టి హేమలత బృందం కుంకుమ పూజల కార్యక్రమానికి హాజరయ్యారు. ఆలయ ఈఓ వీఎన్‌కే.శేఖర్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

క్లుప్తంగా

ఘనంగా లక్ష్మీ గణపతి హోమం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్డులో వేంచేసి యున్న శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. 137 మంది దంపతులు పాల్గొని హోమం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూర్ణాహుతి సమర్పించారు. లోక కల్యాణార్థం దేవస్థానంలో హోమం నిర్వహించినట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు దేవస్థానంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రుద్రపాక సొసైటీ చైర్మన్‌గా పిన్నమనేని నియామకం

నందివాడ: మండలంలోని తొమ్మిది సొసైటీలకు ప్రభుత్వం త్రీమెన్ కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రుద్రపాకకు మాజీ మంత్రి, మాజీ ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు, చినలింగాలకు కొలకలేటి భవానీప్రసాద్, ఇలపర్రుకు సుంకర శ్రీనివాసరావు, జనార్దనపురానికి కొల్లారెడ్డి శివనారాయణస్వామిరెడ్డి, కుదరవల్లికి అల్లాడ చంద్రమౌళి, పెదవిరివాడకు మావులేటి ముకేష్, పోలుకొండకు పర్వతనేని వెంకటరామప్రసాద్, తమిరిశకు తోట ధర్మారావు, వెన్ననపూడికి సూరపనేని నాగేశ్వరరావును చైర్మన్లుగా నియమించారు.

మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు



గుడివాడరూరల్: మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని టూటౌన్ సీఐ కె.హనీష్ అన్నారు. స్థానిక నైజాంపేట ప్రాంతంలోని మహిళలకు మహిళల భద్రత, సాంకేతిక అవగాహన, కుటుంబ సంక్షేమానికి సంబంధించి పలు అంశాలపై మంగళవారం అవగాహన సదస్సును టూటౌన్ పోలీసులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా ఆపద సమయంలో శక్తి యాప్ ఉపయోగించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం ఇవ్వడం తదితర అంశాలను సీఐ వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆధార్ సెంటర్ ప్రారంభం

గుడ్లవల్లేరు: స్థానిక సచివాలయం-1లో ఆధార్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, పంచాయతీ సెక్రెటరీ ఏజెఎల్ నరసింహారావు, వీఆర్వో శాయన ప్రకాష్, చర్మకార సేవా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుల్లా త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు. గుడ్లవల్లేరు మండలం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఎంపీడీఓ ఇమ్రాన్ తెలిపారు. నూతన ఆధార్, ఫోన్ నంబర్ లింకేజీ, అడ్రస్ మార్పు చేసుకోవడానికి ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బ్యాంకు లావాదేవీలపై అవగాహన

గుడ్లవల్లేరు: బ్యాంకు లావాదేవీల్లో వినియోగదారులకు అవగాహన అవసరమని ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ సోయి ఏడీ బషీర్ మోయేస్ సూచించారు. కెనరా ఖాతాదారులకు ఈకేవైసీపై అవగాహన సదస్సును కెనరా బ్యాంక్ అంగలూరు పరిధిలోని కుచికాయలపూడిలో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు తన బ్యాంక్ ఖాతాకు ఆధార్, పాన్ కార్డులను లింక్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ మేనేజర్ నవీన్‌కుమార్, ఎల్‌డీఎం రవీంద్రరెడ్డి, కెనరాబ్యాంక్ రీజినల్ డీఎం దుర్గటి మోహన్, అంగలూరు సీనియర్ మేనేజర్ వి.సౌమ్య ప్రియదర్శిని, సంజయ్‌కుమార్ సింగ్ పాల్గొన్నారు.

సహ విద్యార్థికి స్ఫూర్తిని కలిగించేలా జీవిత నిర్మాణం

గుడ్లవల్లేరు: సహ విద్యార్థికి స్ఫూర్తిని కలిగించేలా తన జీవిత నిర్మాణం ఉండాలని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సైకాలజిస్ట్, ప్రవర్తనా నైపుణ్యాల శిక్షకుడు, డైరెక్టర్, కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ అధినేత సాంద్ర సుధీర్ సూచించారు. మంగళవారం శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.సిద్ధయ్య, యాజమాన్య సలహాదారు డాక్టర్ పి.రవీంద్ర బాబు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కాలేజీలో బీఏ పొలిటికల్ సైన్స్ కోర్సు

కైకలూరు: వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి బీఏ పొలిటికల్ సైన్స్ నూతన కోర్సును ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత మంగళవారం తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి కాలేజీలో కోర్సు పొందే విద్యార్థులు సంప్రదించాలని పేర్కొన్నారు.



ముదినేపల్లి-గుడ్లవల్లేరు రోడ్డు దుస్థితి



గుంతలమయంగా మారిన పెంజెంద్ర-గుడ్లవల్లేరు రోడ్డు

అడుగు పడదు.. కాలు కదలదు!

గుడ్లవల్లేరు మండలంలో రోడ్ల అభివృద్ధి జరిగేనా?

గుడ్లవల్లేరు: మండలంలోని పలు రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కౌతవరం నుంచి డోకిపర్రు వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. అలాగే గుడ్లవల్లేరు-ముదినేపల్లి రోడ్డు, పెంజెంద్ర- గుడ్లవల్లేరు ప్రధాన రహదారుల్లో ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. వాహన చోదకులకు తమ ప్రయాణంలో ప్రత్యక్ష నరకం కనబడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిందంటే రోడ్లపై గుంతల్లో వర్షం నీరు చేరి ఎంత లోతు ఉందో తెలియక వాహన చోదకులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. వెంటనే ఈ రోడ్లను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఈ రోడ్ల నిర్మాణం చేస్తున్న ప్రభుత్వ తీరు అగమ్యగోచరంగా ఉందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.



డోకిపర్రు రోడ్డుపై ఉన్న గుంతల్లో చేరిన వర్షం నీరు

దిక్కు తోచని స్థితిలో రోడ్ల పనులు

గుడ్లవల్లేరు నుంచి పెంజెంద్ర రోడ్డుకు మరమ్మతులను నిర్వహించేందుకు రూ.50 లక్షలను ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆ పనులు నిర్వహించాల్సిన కాంట్రాక్టర్ పత్తా లేకుండా పోయారు. అలాగే గుడ్లవల్లేరు నుంచి డోకిపర్రు రోడ్డు నిర్మాణం పరిస్థితి కూడా అగమ్యగోచరంగానే మారింది. ఆ రోడ్డును కాంట్రాక్టర్‌కు బిల్లులు రావడం లేదని వదిలేసి కనబడకుండా పోయారు. గుడ్లవల్లేరు నుంచి ముదినేపల్లి రోడ్డు పనులకు ప్రభుత్వం రూ2.50 కోట్లను కేటాయించింది. ఆ రోడ్డు పనులను ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంతవరకు ఆ పనుల నిర్వహణ జాడే లేకుండా పోయింది.

పట్టించుకోవడం లేదు



మా ముదినేపల్లి నుంచి గుడ్లవల్లేరు ప్రధాన రోడ్డులో అడుగు వేయాలంటే ముందుకు సాగటం లేదు. అన్నీ మోకాలు లోతు గుంతలే. పలు మార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేదు. ఇప్పటికైనా మా రోడ్డుకు పనులు నిర్వహించకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

– ఇంటూరి దావీదు, జేమ్స్‌పేట, గుడ్లవల్లేరు మండలం

మాటలే.. చేతలేవీ?



మా పెంజెంద్ర నుంచి గుడ్లవల్లేరు ప్రధాన రహదారే కాకుండా మండలంలోని ప్రధాన రోడ్ల పనుల విషయంలో హామీలు అయితే ప్రభుత్వం ఇస్తోంది. ఆ హామీలను అమలు చేయకుండా ఆదమరుస్తోంది. కూటమి ప్రభుత్వం వస్తే.. రోడ్లన్నీ బాగు చేస్తామంటే ఇదేనా?

– బలుసు జితేంద్ర, వైఎస్సార్ సీపీ గుడ్లవల్లేరు మండల పోలింగ్ స్టేషన్ల కన్వీనర్

రైతులను కన్నీరు పెట్టించడం మంచిది కాదు

మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



పామర్రు(మొవ్వ): రైతులను కన్నీరు పెట్టించడం రాష్ట్రానికి ఏ మాత్రం మంచిది కాదని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదాత సుఖీభవ అని అబద్ధపు మాటలు చెప్పే కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా మానవత్వంతో స్పందించాలన్నారు. అన్నదాతలు సుఖంగా ఉండేందుకు తగిన మొత్తంలో యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అన్ని సొసైటీల వద్ద అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్న ప్రైవేటు డీలర్లు, షాపుల నిర్వాహకుల ఆగడాలను నియంత్రించాలని కోరారు. నేడు రాష్ట్రంలో నడుస్తున్నది మాయ మాటల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియా అందుతుంది అని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, కూటమి నాయకులు సమస్యను బయటికి పొక్కకుండా కప్పి వేశారన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని రైతులందరూ యూరియా కోసం ఒక్కసారిగా రోడ్డెక్కే సరికి ఇరకాటంలో పడ్డారన్నారు. ఎప్పటికప్పుడు సరిపడినంత యూరియా స్థానిక పీఏసీఎస్‌ల్లో అందుబాటులో ఉంచుతున్నామని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో వేకువజామునుంచే రైతులు యూరియా కోసం పీఏసీఎస్‌ల వద్ద బారులు తీరి కనిపిస్తున్నారన్నారు. బహిరంగ మార్కెట్లోని డీలర్లు, ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి రూ.265 యూరియా బస్తా ను రూ.420 నుంచి రూ.450 వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. కొందరు యూరియా కావాలంటే వారి వద్ద లభించే గుళికలు, జింక్ లాంటి వాటిని కచ్చితంగా కొనాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. అందుబాటులో ఉన్న స్టాక్ కంటే అధిక సంఖ్యలో రైతులు రావడంతో సొసైటీ సిబ్బంది భయపడి పోలీసుల పర్యవేక్షణలో యూరియా సరఫరా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అన్నదాతకు తప్పని యూరియా కష్టాలు



వానపాముల పీఏసీఎస్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

- పోలీసుల సమక్షంలో యూరియా అందజేత

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల పీఏసీఎస్‌కు మంగళవారం యూరియా రావటంతో రైతులు దాన్ని తీసుకునేందుకు గంటల తరబడి నిలబడి బారులు తీరారు. పీఏసీఎస్‌కు యూరియా వచ్చిందని రైతులకు తెలియటంతో ఒక్కసారిగా అధిక సంఖ్యలో పీఏసీఎస్ వద్దకు తరలి వచ్చారు. వానపాముల, కొర్నిపాడు, రావులపాడు, పాములపాడు, జమిదింటకుర్రు తదితర గ్రామాల నుంచి రైతులు రావటంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో సొసైటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించి పిలిపించారు. పోలీసులు వచ్చి రైతులు లైన్లో నిలబెట్టారు. 17 టన్నుల యూరియా అంటే 300 బస్తాలు మాత్రమే వచ్చిందని, రైతుకు ఒక్క బస్తా చొప్పున మాత్రమే ఇస్తామని పీఏసీఎస్ కార్యదర్శి ఎం.సురేష్ చెప్పారు. రైతులు చేసేదే లేక ఒక్క యూరియా కట్ట కోసం గంటల తరబడి నిలబడి తీసుకున్నారు.

రైతుల అసంతృప్తి

పీఏసీఎస్ ద్వారా ఇచ్చే ఒక్క బస్తా యూరియా సరిపోదని రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొర్నిపాడు గ్రామానికి చెందిన కౌలు రైతు ఎం.స్వామి మాట్లాడుతూ తాను 20 ఎకరాలు సాగు చేస్తుంటే ఒక బస్తా యూరియా ఏ మూలకు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పంటకు యూరియా తప్పనిసరిగా అవసరం ఉందని రైతులు అందరూ పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ పాలకుల దినోత్సవం



డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న ఏఎన్నార్ కళాశాల యాజమాన్యం

గుడివాడ టౌన్: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని గ్రంథ పాలకుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బీఎస్ఎస్ పద్మజ, కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, అధ్యాపకులు డీఎస్ ప్రత్యూష, ఎ. షకీల, సీహెచ్ ప్రకాష్ పాల్గొన్నారు.

ఆదిత్య డిగ్రీ కళాశాల్లో..

స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రవీంద్రబాబు, వైస్ ప్రిన్సిపాల్ అలియాబేగం, గ్రంథాలయ అధికారి ఎం.శరత్ కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు టి. సతీష్‌చంద్ర, జి. జీవన్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి

గుడ్లవల్లేరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15వ తేదీన జాతీయ జెండా ప్రతి ఇంటా ఎగరాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరులో మంగళవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీని నిర్వహించారు. డెప్యూటీ ఎంపీడీఓ అంజనాదేవి, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలని ఎంపీడీఓ గోలి రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. డెప్యూటీ ఎంపీడీఓ దేవరపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మండవల్లిలో..

మండవల్లి: ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగరవేయడం ద్వారా ప్రజల మధ్య ఐకమత్యాన్ని ప్రోత్సహించవచ్చని ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కరరావు పేర్కొన్నారు. మంగళవారం ఐక్య వేదిక మండల కమిటీ సభ్యులు జాతీయ జెండాలను ప్రదర్శించారు.

ప్రజాస్వామ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు



పామర్రు(మొవ్వ): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఎంతలా భ్రష్టు పట్టిస్తున్నారో ఈరోజు పులివెందులలో జరిగిన అప్రజాస్వామిక జెడ్పీటీసీ ఉప ఎన్నికలే నిలువెత్తు నిదర్శనమని పామర్రు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ధ్వజమెత్తారు. కైలే అనిల్‌కుమార్ మంగళవారం పామర్రులో మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల వ్యవస్థను కూటమి ప్రభుత్వం చేతుల్లోకి తీసుకుని రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందన్నారు. పోలీసు వ్యవస్థను ప్రభుత్వం దుర్వినియోగం చేసి వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ పోలింగ్ ఏజెంట్లపై, సామాన్యులపై అడ్డగోలుగా దాడులు చేస్తూ అక్రమ అరెస్టులతో భయపెడుతోందని చెప్పారు. బూతుల వద్దకు వెళ్లనీయకుండా, ఓటు హక్కు వినియోగించుకోనీయకుండా టీడీపీ నేతలు ఎంత నీచంగా ప్రవర్తించారో అందరూ చూశారన్నారు. ఇంత గందరగోళ పరిస్థితులను టీడీపీ సృష్టించినా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వీటిన్నింటినీ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. రిగ్గింగ్‌కు పాల్పడిన టీడీపీకి పోలీస్ వ్యవస్థ సహకరించడం సిగ్గు చేటన్నారు. వ్యవస్థలు ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోతే ప్రజలే కూటమికి బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి



గుడివాడలో మాత్రలు వేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు



పమిడిముక్కలలో నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీడీఓ



వెలంపేట అంగన్‌వాడీ కేంద్రంలో మాత్ర వేస్తున్న డాక్టర్ అనుపమ



మొవ్వలో మాత్రలు వేస్తున్న హెచ్ఎం

పెదపారుపూడి: నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎంపీడీఓ విమాదేవి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సం పురస్కరించుని విద్యార్థులకు మంగళవారం డీ వార్మింగ్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేసినట్లు పేర్కొన్నారు. ఈఓఆర్డీ వంగా శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వలో..

మొవ్వ: నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కూచిపూడి శ్రీసిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్లో, మొవ్వలోని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో విద్యార్థులకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణా మాత్రలు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కూచిపూడి జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం అమ్మిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఏఎన్ఎం సమిత, సీహెచ్ఓ కే దివ్య, ఆశ వర్కర్ శ్యామల పాల్గొన్నారు.

పమిడిముక్కలలో..

పమిడిముక్కల: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగనవాడీ కేంద్రాలు, పాఠశాలల్లో డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేశారు. పమిడిముక్కల హైస్కూల్లో విద్యార్థులకు ఎంపీడీఓ రామకృష్ణ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంఈఓ శ్రీనివాస్, వైద్యులు సైరా, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు: స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల్లో విద్యార్థులకు పీహెచ్‌సీ ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. కార్యక్రమంలో ఆ విద్యా సంస్థ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ, రమాదేవి, కె.జ్యోతి, కె.చందన, వి.విజయలక్ష్మి, టి.సుధారాణి పాల్గొన్నారు.

కైకలూరులో..

కైకలూరు/కలిదిండి: నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కైకలూరు, కలిదిండి మండలాల్లో అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను మంగళవారం పంపిణీ చేశారు. కైకలూరు మండలంలో శీతనపల్లి, కొల్లేటికోట పీహెచ్‌సీ పరిధిలో 13,911 మంది విద్యార్థులకు మాత్రలు వేసి 97 శాతం లక్ష్యం సాధించారు. కలిదిండి మండలంలో కలిదిండి, మూలలంక, కోరుకొల్లు పీహెచ్‌సీల పరిధిలో మొదటి రోజు 9,809 మందికి మాత్రలు అందించి 94.4 శాతం సాధించారు. వెలంపేట అంగన్‌వాడీ కేంద్రంలో పాల్గొన్న ఐసీడీఎస్ సీడీపీఓ డాక్టర్ ఎన్.దీప్తి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 311 అంగన్‌వాడీ కేంద్రాల్లో 1,216 మంది చిన్నారులకు అల్బెండజోల్ మందులు అందిస్తున్నామన్నారు. డాక్టర్లు అన్నపూర్ణ, అనుపమ, హేమంత్, జాహ్నవి, జయరాజ్, నజ్రినా పాల్గొన్నారు.

గుడివాడలో..

గుడివాడ టౌన్: స్థానిక కాకర్ల వీధిలోని గాంధీ మున్సిపల్ హైస్కూల్లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వేశారు. గుడివాడ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ జాన్ ట్విన్సన్, ఎంఈఓ సీహెచ్ రజిని, రామారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలి

పమిడిముక్కల: ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలని ఏపీఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం పీహెచ్‌సీలో ఉల్లాస్‌పై మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో 2,500 మంది వయోజన విద్య నేర్చుకునే వారిని గుర్తించినట్లు తెలిపారు. ప్రతి 10 మందికి ఒక విద్యా వలంటీర్ చొప్పున మండలంలో 250 మందిని నియమించినట్లు పేర్కొన్నారు.

వ్యవసాయ సొసైటీ ఎన్నికలు నిర్వహించండి

గుడివాడ టౌన్: వ్యవసాయ సొసైటీల ఎన్నికలు నిర్వహించకపోవడంతో రైతులు ఇబ్బందుల పడుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సీపీ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయినా ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ విధానాన్ని విమర్శించిన కూటమి ప్రభుత్వం కూడా త్రీమ్యాన్ కమిటీ వేసి చేతులు దులుపుకుంటుందన్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు ఆర్. కొండ, బి. ప్రసాదు పాల్గొన్నారు.